కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
ఆదివారం 16 ఫిబ్రవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## స్థానిక సంస్థల్లో బి.సి.లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి: సీపీఎం

- అసెంబ్లీలో బిల్లు పెట్టాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని




5

# బీజేపీ, కాంగ్రెస్ కవల పిల్లలు..

- రెండు పార్టీల చేతిలో బీసీలకు భంగపాటు..
- బీసీ కులాల సమావేశంలో ఎంపీ వద్దిరాజు ఫైర్
- మన హక్కులు మనమే సాధించుకోవాలి...





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బిజెపి కాంగ్రెస్ పార్టీలు కవల పిల్లలు.. ఆ రెండు పార్టీల ధోరణి ఒకటే... దేశంలో, రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీలను అణగదొక్కేందుకు ఆ రెండు పార్టీలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. అందుకే బీసీలు ఐక్యంగా ఉండి పోరాడాల్సిన సమయం వచ్చింది.. ఐక్యంగా ఉందాం మన హక్కులు మనమే సాధించుకుందాం.. అంటూ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సూచించారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యాన ఖమ్మం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉత్తేజిత ప్రసంగం చేశారు. బీసీలు తమ భావితరాల వారి మంచి కోసం మనమంతా మరింత ఐకమత్యంతో ముందుకు సాగాలి. కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం, ఉన్నతికి కృషి చేసి రాష్ట్రాన్ని బంగారుమయం చేశారు. అందుకు భిన్నంగా రేవంత్ రెడ్డి తెలంగాణను అధ్వాన్నంగా తయారు చేస్తున్నారు. 59 వేల కోట్లున్న రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను కేసీఆర్ 3లక్షల కోట్లకు తీసుకుపోయారు. కృష్ణా-గోదావరి జలాలను పాలేరులో కలిపి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసిన మహనీయులు కేసీఆర్ 35లక్షల మెట్రిక్ టన్నుల పంటను 3కోట్ల మెట్రిక్ టన్నులకు చేర్చిన అన్నదాత కేసీఆర్ అన్నారు. బీసీలకు మిగతా 2లో..

## నేడు పదవ తరగతి ప్రతిభా పాటవ పరీక్ష

- ఖమ్మం సైన్స్ మ్యూజియంలో పరీక్ష
- ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య

3






## సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి

- డాక్టర్ శ్యాం కుమార్ డాక్టర్ నారాయణ మూర్తి

5

## ఫిబ్రవరి 18 ఖమ్మంలో మిర్చి రైతుల మహా ధర్నా

4



## కారేపల్లి రైల్వే స్టేషనులో రిజర్వేషన్ కౌంటర్ పునరుద్ధరణ





**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి**

కరోనా సమయంలో కారేపల్లి రైల్వే స్టేషన్‌లో రద్దు చేసిన రిజర్వేషన్ కౌంటర్ ను రైల్వే అధికారులు ఎట్టకేలకు పునరుద్ధరించారు. ఖమ్మం జిల్లాలో ఏకైక రైల్వే జంక్షన్ అయిన కారేపల్లి రైల్వే స్టేషన్ లో రిజర్వేషన్ కౌంటర్ లేకపోవడం వలన గత నాలుగు సంవత్సరాల నుండి ప్రజలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనితో ఈ రైల్వే లైన్ లో ఎక్స్ ప్రెస్ రైళ్ళు నడుస్తున్నా ఆ రైళ్లకు రిజర్వేషన్ కావాలన్నా, తత్కాల్ టికెట్లు కావాలన్నా ఈ ప్రాంత ప్రజలు ఖమ్మం కొత్తగూడెం లేదా డోర్నకల్ రైల్వే స్టేషన్లకు వెళ్లి రిజర్వేషన్ చేయించుకుని వచ్చి మళ్లీ కారేపల్లి లో రైలు ఎక్కాల్సిన దుస్థితి నెలకొని ఉండేది. దీనితో ఈ విషయమై రైల్వే అధికారులకు మరియు ఖమ్మం ఎంపీ రామ్ సహాయం రఘురామరెడ్డికి పలుసార్లు మొరపెట్టుకోగా ఎట్టకేలకు రైల్వే అధికారులు శనివారం నుండి రిజర్వేషన్ కౌంటర్ ను పునరుద్ధరించారు. రిజర్వేషన్ కౌంటర్ ను పునరుద్ధరించినందుకు రైల్వే అధికారులకు సహకరించిన ప్రజాప్రతినిధులకు సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ రైల్వే లైన్ లో రద్దు చేసిన మిగతా రైళ్లను కూడా పునరుద్ధరించి డోర్నకల్ నుండి భద్రాచలం రోడ్డు వరకు గల అన్ని రైల్వే స్టేషన్లలో అన్ని రైళ్లకు హోల్టింగు ఇవ్వాలని సామాజిక కార్యకర్త సురేందర్ రెడ్డి రైల్వే అధికారులను కోరారు.

## నాగరాజు కుటుంబానికి కవిత, వద్దిరాజు, తాతా మధు పరామర్శ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, తాతా మధు తదితర ప్రముఖులతో కలిసి బీఆర్ఎస్ ఖమ్మం నగర శాఖ అధ్యక్షుడు పగడాల నాగరాజును పరామర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో నాగరాజుపై పలు కేసులు బనాయించి జైలుకు పంపిన విషయం తెలిసిందే. ఖమ్మంలో పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు శనివారం ఖమ్మం నగర పర్యటనకు వచ్చిన ఎమ్మెల్సీ కవిత ఎంపీ రవిచంద్ర, పార్టీ జిల్లా అధ్యక్షులు మధు, మాజీ ఎమ్మెల్యేలు బానోతు మదన్ లాల్, హరిప్రియ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దిండిగాల రాజేందర్,లింగాల కమల్ రాజ్,గుండాల కృష్ణ (ఆర్జేసీ), బమ్మెర రాంమూర్తిలతో కలిసి నాగరాజు,ఆయన సతీమణి,కార్పోరేటర్ శ్రీవిద్యను పరామర్శించి, బీఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా గుండ్లపల్లి శేషగిరిరావు,బెల్లం వేణు, తక్కళ్లపల్లి అశోక్ రావు, పగడాల నరేందర్ తదితరులు ఉన్నారు.

# బీజేపీ, కాంగ్రెస్ కవల పిల్లలు..

(మొదటి పేజీ తరువాయి..)

రాజ్యాధికారంలో సముచిత ప్రాధాన్యతనిచ్చి గౌరవించిన గొప్ప నాయకుడు కేసీఆర్ ..ఐదుగురుని రాజ్యసభకు,10మందిని శాసనమండలికి పంపడమే కాక, హైదరాబాద్ మహానగర మేయర్లుగా ఇద్దరు బీసీలను చేశారు. బీసీల పట్ల కేసీఆర్ గారికి ఉన్న మాదిరిగానే కేటీఆర్, హరీష్ రావు, కవితలకు గౌరవ మర్యాదలు ఉన్నాయి. అందుకే రేవంత్ రెడ్డి బీసీలకు చేస్తున్న అన్యాయాన్ని ఎదురించి పోరాడుతున్నారు, కొండంత అండగా ఉన్నారు. బీసీలను మరింత అణచివేసే కుట్రతోనే రేవంత్ తప్పులతడక సర్వే జరిపించారని విమర్శించారు. సర్వేను తిరిగి మొత్తానికి మొత్తం జరిపించాలి. స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం, మహిళలతో పాటుగా ఓబీసీలకు ప్రత్యేకంగా




చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్స్ సాధించుకునేందుకు జాగృతి అధ్యక్షురాలు కవిత నాయకత్వాన ముందుకు సాగుదామని అన్నారు. ఈ సందర్భంగా "జై బీసీ జైజై బీసీ","వర్ధిల్లాలి బీసీల ఐక్యత వర్ధిల్లాలి వర్ధిల్లాలి","సాధిద్దాం సాధిద్దాం బీసీ న్యాయమైన హక్కులను సాధిద్దాం"అంటూ సమావేశంలో పాల్గొన్న వారంతా గొంతెత్తి నినదించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలి

- **మిర్చి క్వింటాకు 25 వేల రూపాయల గిట్టుబాటు కల్పించాలి**
- **అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ డిమాండ్**

**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి**

రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను 420 హామీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 20 తారీఖున హైదరాబాదులో జరుగు భారీ ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ కారేపల్లి మండలం పేరుపల్లి ప్రాంతంలో ప్రచారం నిర్వహించి వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వై ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 100



రోజులలోనే ప్రజలకు ఇచ్చిన అన్ని రకాల వాగ్దానాలను అమలు చేస్తానని ప్రగల్బాలు పలికిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం 14 నెలలు కావస్తున్న ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా సంపూర్ణంగా ఇంతవరకు అమలు చేయలేదని రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని రైతాంగం పండించిన అన్ని రకాల పంటలకు ఎం ఎస్ పి గిట్టుబాటు ధర లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని దీని మూలంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని మిర్చి క్వింటాకు 25 వేల రూపాయల గిట్టుబాటు ధర కల్పించాలని అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని పోడు భూములన్నింటికీ పట్టాలి ఇవ్వాలని సీతారామ ప్రాజెక్ట్ సాగునీళ్లను ఏజెన్సీ ప్రాంత మండలాలకు అందించాలని రైతు భరోసా రుణ మాఫీ సంపూర్ణంగా అమలు చేయాలని పోడు భూములన్నిటికీ పట్టాలి ఇవ్వాలని కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని కౌలు రైతులకు రైతాంగానికి ఎకరానికి 15000 రూపాయలు అందించాలని జ్యోతి పథకం ద్వారా మహిళలకు 12 వేల రూపాయలు ఆటో కార్మికులకు నెలకు 15 వేల రూపాయలు పెంచి ఇస్తానని చెప్పిన అన్ని రకాల పెన్షన్లను హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంగం ఏఐకేఎంఎస్ మండల నాయకులు అలం చంద్రయ్య గురవయ్య లక్ష్మీనారాయణ రాంబాబు బాటయ్య చంటి రామ్మూర్తి నాగేశ్వరరావు కోటయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## లక్కినేనికి బీఆర్ఎస్ ప్రముఖుల పరామర్శ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, తాతా మధు,మాజీ ఎమ్మెల్యేలు బానోతు మదన్ లాల్, హరిప్రియ నాయక్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దిండిగాల రాజేందర్,లింగాల కమల్ రాజ్,గుండాల కృష్ణ (ఆర్జేసీ), బమ్మెర రాంమూర్తి, బెల్లం వేణు తదితరులతో కలసి ఖమ్మం జిల్లా కారాగారంలో ఉన్న పార్టీ ప్రముఖుడు లక్కినేని సురేందర్ ను పరామర్శించి తమ సంఘీభావం తెలిపారు. అధికార పార్టీ నాయకుల వత్తిళ్లకు పోలీసులు తలొగ్గి సురేందర్ పై అక్రమ కేసు బనాయించి జైలుకు పంపారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్సీలు కవిత,మధు, మాజీ ఎమ్మెల్యేలు మదన్ లాల్, హరిప్రియ, పార్టీ సీనియర్ నాయకులు రాజేందర్,కమల్ రాజ్,ఆర్జేసీ, రాంమూర్తి,వేణు తదితరులు జైలులో శనివారం సురేందర్ ను కలిసి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు,తమ సంఘీభావం ప్రకటించారు. అధైర్య పడకుండా ఆత్మస్థైర్యంతో ఉండాలని పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీలు కవిత,మధు తదితర ప్రముఖులు సురేందర్ కు భరోసానిచ్చారు.



# ఎంపీ వద్దిరాజు నివాసం వద్ద ఎమ్మెల్సీ కవితకు అపూర్వ స్వాగతం







ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం బురహాన్ పురం నివాసం వద్ద ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు అపూర్వ స్వాగతం పలికారు. పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు శనివారం ఖమ్మం నగర పర్యటనకు వచ్చిన కవిత ఎంపీ రవిచంద్ర ఆహ్వానం మేరకు మధ్యాహ్నం ఆయన నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు, పలువురు ప్రముఖులు, పార్టీ శ్రేణులు,ఆయన శ్రేయోభిలాషులు, అభిమానులు కవితకు ఘన స్వాగతం పలుకుతూ పెద్ద ఎత్తున టపాకాయలు కాల్చారు, గులాబీ పూలు జల్లారు. ఎమ్మెల్సీ కవిత రాక సందర్భంగా ఎంపీ రవిచంద్ర నివాసం, పరిసరాలు "జై తెలంగాణ జైజై తెలంగాణ", "వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి కేసీఆర్ గారి నాయకత్వం వర్ధిల్లాలి", "జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్"అనే నినాదాలతో హోరెత్తింది. ఎంపీ రవిచంద్రతో పాటు పలువురు ప్రముఖులు కవితకు పుష్పగుచ్ఛాలిచ్చి, శాలువాలతో సత్కరించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు, పార్టీ సీనియర్ నాయకులు దిండిగాల రాజేందర్, లింగాల కమల్ రాజ్, గుండాల కృష్ణ (ఆర్జేసీ),ఉప్పల వెంకట రమణ,పారా నాగేశ్వర్ రావు, బమ్మెర రాంమూర్తి, గుండ్లపల్లి శేషగిరిరావు, పగడాల నరేందర్, తక్కళ్లపల్లి అశోక్ రావు తదితరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీ కవితకు చీర సారే బహూకరించి గౌరవించారు, ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు.

## కవితకు ఘన స్వాగతం పలికిన ఎంపీ, ఎమ్మెల్సీ





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు,మాజీ ఎమ్మెల్యేలు బానోతు మదన్ లాల్,మెచ్చా నాగేశ్వరరావు,హరిప్రియ, సీనియర్ నాయకులు దిండిగాల రాజేందర్, లింగాల కమల్ రాజ్, గుండాల కృష్ణ (ఆర్జేసీ), బమ్మెర రాంమూర్తి,గుండ్లపల్లి శేషగిరిరావు,తక్కళ్లపల్లి శేఖర్,బెల్లం వేణు,పగడాల నరేందర్ తదితరులతో కలిసి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం పలికారు.పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు గాను ఎమ్మెల్సీ కవిత శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి ఖమ్మం దానవాయిగూడెం చేరుకోగా ఎంపీ రవిచంద్ర, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మధు తదితర ప్రముఖులు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు "జై తెలంగాణ జైజై తెలంగాణ","వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి కేసీఆర్ గారి నాయకత్వం వర్ధిల్లాలి"," జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్" అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

# సేవాలాల్ మహరాజ్ ఆలయం సందర్శించిన ఎమ్మెల్సీ కవిత







ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, తాతా మధు తదితర ప్రముఖులతో కలిసి ఖమ్మం పాండురంగా పురంలో నెలకొన్న సంత్ సేవాలాల్ మహరాజ్ ఆలయాన్ని శనివారం మధ్యాహ్నం సందర్శించారు. సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి సందర్భంగా ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్సీలు కవిత, మధు,మాజీ ఎమ్మెల్యేలు బానోత్ మదన్ లాల్, హరిప్రియ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దిండిగాల రాజేందర్, లింగాల కమల్ రాజ్, గుండాల కృష్ణ (ఆర్జేసీ), ఉప్పల వెంకట రమణ, బమ్మెర రాంమూర్తితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీ కవిత తదితరులకు గిరిజన ప్రముఖులు తలపాగా చుట్టి గౌరవించారు, వారి చేత మొక్క నాటించారు, డోలు వాయించారు. అలాగే, గుండ్లపల్లి శేషగిరిరావు, బెల్లం వేణు, తక్కళ్లపల్లి అశోక్ రావు, పగడాల నరేందర్ తదితరులు సేవాలాల్ ఆలయాన్ని సందర్శించారు.

## బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్జేసీ నివాసం సందర్శన





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, తాతా మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, గుండాల కృష్ణ (ఆర్జేసీ) నివాసాన్ని సందర్శించారు. పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు శనివారం ఖమ్మం నగర పర్యటనకు వచ్చిన ఎమ్మెల్సీ కవిత చివరగాత్రీ టౌన్ ఎస్ పార్క్ సమీపాన ఉన్న ఆర్జేసీ నివాసాన్ని సందర్శించగా ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి పుష్పగుచ్ఛాలిచ్చి గులాబీ పూలు జల్లి, టపాకాయలు కాల్చుతూ ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవితను కృష్ణ తన కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు, చీర సారే బహూకరించి గౌరవించారు.

# నేడు పదవ తరగతి ప్రతిభా పాటవ పరీక్ష

- ఖమ్మం సైన్స్ మ్యూజియంలో పరీక్ష
- ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

పదవతరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పరీక్ష ఆదివారం జిల్లా సైన్స్ మ్యూజియం లో నిర్వహిస్తున్నట్లు, ప్రతిభా పాటవ పరీక్ష ను ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి ఇసోమశేఖరశర్మ ప్రారంభిస్తారని ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య తెలిపారు. ఈనెల 12న ఖమ్మం జిల్లా వ్యాపితంగా మండల స్థాయిలో ప్రతిభా పాటవ పరీక్ష నిర్వహించి ప్రతిభ చూపిన మొదటి ముగ్గురు ను జిల్లా స్థాయి కి ఎంపిక చేసామని, అలా ఎంపికైన అరవైమూడు మంది విద్యార్థులు జిల్లాలోని 214 పాఠశాలల ప్రతినిధులు గా తమ ప్రతిభ ప్రదర్శించనున్నారని పుల్లయ్య చెప్పారు.జిల్లా సైన్స్ మ్యూజియం లో జరుగుతున్న ఈపరీక్షకు జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికాలయాల నుండి ముగ్గురు విద్యార్థినులు




పాల్గొంటున్నారని ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య తెలిపారు.జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పరీక్ష కు ఎంపికైన ప్రతి విద్యార్థికి పరీక్ష సామాగ్రి కిట్ తోపాటు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ బహుకరిస్తామని పుల్లయ్య చెప్పారు. జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఒక క్యాటగిరీగా, జిల్లాలోని 14 కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల విద్యార్థిను లను ఒక క్యాటగిరీగా పరీక్ష నిర్వహిస్తున్నట్లు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య తెలియజేసారు. జిల్లాపరిషత్, ప్రభుత్వ పాఠశాలల క్యాటగిరి లో ప్రథమ స్థానం విజేతకు పదివేల రూపాయలు, ద్వితీయ స్థానం విజేతకు ఆరువేల రూపాయలు, మూడవ స్థానం విజేతకు నాలుగు వేల రూపాయలు నగదు బహుమతి తోపాటు జ్ఞాపిక, ప్రశంసా పత్రము ఇస్తున్నామని పరిశపుల్లయ్య చెప్పారు. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ విద్యార్థినిలలో ప్రథమ స్థానం విజేతకు మూడువేల రూపాయల నగదు బహుమతి, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థినికి రెండు వేల రూపాయలు నగదు బహుమతి, తృతీయ స్థానం పొందిన విద్యార్థినికి వెయ్యి రూపాయలు నగదు బహుమతి తోపాటు జ్ఞాపిక, ప్రశంసా పత్రము ఇస్తున్నామని ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య తెలియజేసారు.అదేవిధంగా ఆరు సబ్జెక్టులకు టాపర్ గా నిలిచిన విద్యార్థులకు కూడా నగదు బహుమతులు ఉన్నాయని పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య చెప్పారు.

## సమాజ అభివృద్ధిలో కీలకంగా ఉండాలి... పువ్వాడ



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

సమాజాభివృద్ధిలో కమ్మ మహాజన సంఘం కీలకంగా ఉండాలని రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కమ్మ మహాజన సంఘం కమిటీ సభ్యులు ఆయనను శనివారం కలిశారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో కమ్మ సంఘం సభ్యులు కీలకంగా ఉండాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగకుండా సంఘ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఐక్యంగా ఉంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. రాజకీయాలకు అతీతంగా నూతనంగా ఏర్పడిన కమిటీ పనిచేసి భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, వైస్ ప్రెసిడెంట్ కర్ణాటి రమాదేవి, జాయింట్ సెక్రెటరీ వజ్జా శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు, కోలేటి నవీన్, మేదరమెట్ల స్వరూపరాణి, నంబూరి ప్రసాద్, పోతినేని భూమేశ్వర్ రావు, తుమ్మలపల్లి నాగేశ్వరావు, కో అప్షన్ సభ్యులు తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవి కుమార్, నాయకులు వల్లభనేని రామారావు, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, జశ్వంత్, చీకటి వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండాలి: తమ్మినేని



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండేలా నూతన కమిటీ పనిచేయాలని సిపిఎం జాతీయ నాయకులు తమ్మినేని వీరభద్రం కోరారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన కమ్మ మహాజన సంఘం కార్యవర్గం శనివారం ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పనిచేసి సమాజ అభివృద్ధిలో కీలక భూమిక పోషించాలన్నారు. ఈ సందర్భంగా తాము చేపట్టబోయే కార్యక్రమాలను కమిటీ సభ్యులు ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, వైస్ ప్రెసిడెంట్ కర్ణాటి రమాదేవి, సభ్యులు మేదరమెట్ల స్వరూపరాణి, పోతినేని భూమేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు సేవా లాల్ మహరాజ్

- **బీఆర్ఎస్ కార్యాలయంలో సేవాలాల్ కు ఘన నివాళులు**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్‌లో ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గిరిజన లంబాడి సోదరులతో శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్సీ %డ% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు బానోతు హరిప్రియ, మదన్ లాల్, మెచ్చ నాగేశ్వరరావు, ఆర్.జె.సి కృష్ణ, బెల్లం వేణు గోపాల్, పగడాల నాగరాజు, ఉప్పల వెంకటరమ ణ, బొమ్మెర రామ్మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత గారు మాట్లాడుతూ... బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా బంజారా బిడ్డలందరికీ వారు శుభాకాంక్షలు తెలిపారు. బంజారాల అభ్యున్నతి కోసం మహనీయుడు సేవాలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారని అన్నారు. సేవాలాల్ మహారాజ్ గొప్పతనాన్ని చాటేందుకు కేసీఆర్ గారి ప్రభుత్వ హయాంలో వారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించి గౌరవించుకున్నామని తెలిపారు. హైదరాబాద్ నగర నడిబొడ్డున సంత్ సేవాలాల్





మహారాజ్ పేరుతో లంబాడా బిడ్డల ఆత్మగౌరవం ఉట్టిపడేలా బంజారా భవన్ నిర్మించుకున్నాం. సేవాలాల్ మహారాజ్ స్వప్నమైన తండా రాజ్యాన్ని



సాకారం చేస్తూ రాష్ట్రంలోని తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి.. 'మా తండాలో మా రాజ్యం' అనే గిరిజనుల చిరకాల ప్రజాస్వామిక ఆకాంక్షను నెరవేర్చాం. గ్రామ పరిపాలనలో వారిని భాగస్వాములను చేసినం. గిరిజన బిడ్డల ఆత్మగౌరవం పరిఢవిల్లేలా వారి ప్రతిభను చాటేందుకు ఎస్టీ ఓవర్సీస్ స్కాలర్ షిప్, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు సీఎంఎస్టీఈఐ వంటి కార్యక్రమాలను చేపట్టాం అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయానికి విచ్చేసిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారికి జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రూరల్, అర్బన్, జిల్లా గిరిజన లంబాడి సోదరులు బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు బలుసు మురళి కృష్ణ, మధిర నియోజకవర్గ నాయకులు సామినేని హరిప్రసాద్, బంక మల్లయ్య, రంగిశెట్టి కోటేశ్వర రావు, ఇటికల శ్రీనివాస్, వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు నాయక్, ఎల్లంకి సత్యనారాయణ, చావా వెంకట రామారావు, ముత్యాల సత్యనారాయణ, ముత్యాల వెంకటప్పారా వు, ధరావత్ మంగీలాల్, ఉన్నం వీరేందర్, గౌసుద్దీన్, తదితర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 18 ఖమ్మంలో మిర్చి రైతుల మహా ధర్నా

కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి

మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 18 మంగళవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద రైతుల మహా ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం కారేపల్లి మండలం లో పలు గ్రామాల్లో మిర్చి కలాలు, మిర్చి తోటలో రైతులను కలుసుకొని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మండల కార్యదర్శి వజ్జా రామారావు మాట్లాడుతూ దేశంలో అత్యధిక విస్తీర్ణంలో ఖమ్మం పరిసర ప్రాంతాల్లో మిర్చి సాగు అవుతున్న నేపథ్యంలో ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు , వజ్జా రామారావు డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 18 ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద మిర్చి రైతులు ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. తొలిత ఫిబ్రవరి 17 ధర్నా నేపథ్యంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ సోమవారం సెలవు దినాలు ప్రకటించిన కారణంగా ఫిబ్రవరి 18 మంగళవారం మహా ధర్నా ఉదయం 9 గంటలకు జరుగుతుంది అని అన్నారు. మిర్చి కింటాకు రూ 25000 ధర నిర్ణయించి ప్రభుత్వం నా ఫెడ్, మార్క్ ఫెడ్ సంస్థలు ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్





చేశారు. గత సీజన్ ప్రారంభం లో మిర్చి కింటాకు ఇరవై మూడు వేల రూపాయలు ధర ఉంటే నేడు 12 వేల రూపాయలు ధర కూడా మార్కెట్లో రైతులకు లభించడం లేదని అన్నారు. దేశం లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మిర్చి సాగు ఎక్కువ ఉందని అన్నారు , వైరస్, తెగుళ్లు, నల్లి బారిన పడి దిగుబడి తగ్గింది అని మరోవైపు సగం కి ధర పడిపోయి మిర్చి రైతులు ఆత్మహత్య లు కొనసాగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడం లేదని అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నా ఫెడ్ మార్క్ ఫెడ్ ద్వారా మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు గుండా సత్యనారాయణ రెడ్డి, పండగ కోండయ్య,, రవి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బి.సి.లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి: సీపీఎం

- అసెంబ్లీలో బిల్లు పెట్టాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



కుల గణన ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి సామాజిక వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వెంటనే అసెంబ్లీలో బిల్లు పెట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో సిపిఎం జిల్లా కమిటి, మండల కార్యదర్శుల సంయుక్త సమావేశం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయటం వలన ఉపయోగం ఉండదన్నారు. చట్టం చేయటం ద్వారానే బిసి లకు న్యాయం జరుగుతుందన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనం కోసం కుల గణనను వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. బిసిలకు అన్యాయం చేస్తున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమన్నారు. రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కలు, కుల గణన చేపట్టాల్సిన బాధ్యత కేంద్రానిదే అన్నారు. బిజెపి నాయకులు ఇక్కడ బిసిల గురించి మొసలి కన్నీరు కార్చటం కాదు, బిసిలపై నిజంగా ప్రేమ ఉంటే నరేంద్ర మోడీని ఒప్పించి దేశవ్యాపితంగా కుల గణన చేపట్టాలని ఆయన సవాల్ చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మిర్చి రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని, క్వింటాల్‌కు కనీసం 25 వేల రూ.లు ఇచ్చి కొనుగోలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు కోసం వచ్చే బడ్జెట్‌లో తగిన విధంగా నిధులు కేటాయించాలన్నారు. బడ్జెట్‌లో నిధులు యివ్వకుంటే ప్రభుత్వానికి నిరసనలు తప్పవన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై.విక్రమ్, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, డివిజన్ కార్యదర్శులు మడుపల్లి గోపాల్‌రావు, శీలం సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు (ఆదివారం) ఇస్లామిక్ బహిరంగ సభ

- ముఫ్తీ మహ్మద్ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఇదారా తాలీముల్ ఇస్లాం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 5:30 గం.కు నగర శివారు గొల్లగూడెంలోని మదర్సాలో గొప్ప ఇస్లామిక్ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు మదర్సా కరస్పాండెంట్ ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ తెలిపారు. ట్రస్ట్ 8 వార్షికోత్సవ సందర్భంగా జరిగే సభలో.. ఖురాన్ మీ నుండి ఏమి కోరుకుంటుంది..! అనే అంశంపై ప్రముఖ ఇస్లాం ఆధ్యాత్మిక పండితులు మహ్మద్ అబ్దుల్ ఖవీ ప్రధాన ఉపన్యాసం చేస్తారని పేర్కొన్నారు. ఆయనతో పాటు తెలుగు ఆధ్యాత్మిక ప్రసంగ కర్త ముఫ్తీ సులేమాన్ అజ్మల్, మౌలానా సయిద్ అహ్మద్ ఖాస్మీ, మౌలానా ముఫ్తీ మహ్మద్ జలాలుద్దీన్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు. ఈ సందర్భంగా తమ మదర్సాలో ఖురాన్ కంఠస్థం చేసిన 11 మంది విద్యార్థులకు అతిథుల చేత సన్మానం ఉంటుందన్నారు. సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఖమ్మంతో పాటు పరిసర ప్రాంతాల ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ కోరారు.

# సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి

- డాక్టర్ శ్యాం కుమార్ డాక్టర్ నారాయణ మూర్తి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



బంజారాల ఆరాధ్యకుడు శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని డాక్టర్లు శ్యాం కుమార్, నారాయణమూర్తి లు డిమాండ్ చేశారు. శనివారం వీరానరీమణుల ఆశయ సాధన సమితి కార్యాలయంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమం సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అతిథులుగా హాజరైన డాక్టర్ శ్యాం



కుమార్ , డాక్టర్ నారాయణ మూర్తి లు ప్రసంగిస్తూ బంజారాల ఆరాధ్యకుడు సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చడంతోపాటు బంజారాల భాష గోర్ బోలి ను ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి, జనాభా దామాషాను అనుసరించి, రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించాలని పేర్కొన్నారు. బంజారాల అభివృద్ధి కోసం తల పెట్టే నిర్మాణాలకు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని నామకరణం చేయాలని కోరారు. తొలుత సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి , నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీర నారీమణుల ఆశయ సాధన సమితి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు పెద్దపాక నాగభూషణం, శ్రీనివాస్ నాయక్, షేక్ నజీమా, జ్యోతి, సంధ్య, ప్రమీల, కృష్ణవేణి, త్రివేణి, సుశీల, కవిత, జగదీష్, ఫక్రుద్దీన్, వీరన్న, లక్ష్మి, రజిని , వెన్నెల, అనురాధ, దేవి, రమ్య, చందు, సంధ్య, స్పందన, విజయ, రాజేష్, ఝాన్సీ, ప్రమీల, రామ్మూర్తి నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడు సేవాలాల్ మహారాజ్



**ఖమ్మం లీగల్, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ హాల్ లో జరిగిన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస రావు పాల్గొని వారిచిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి ఉత్సవం జరిపినారు .ఈ కార్యక్రమం ఉద్దేశించి వక్తలు సంత్ సేవాలాల్ మహరాజ్గరు, హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శపురుసుడయ్యారు.సేవాలాల్ మహరాజ్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో న్యాయవాదులు మందడపు .శ్రీనివాస రావు తౌఫిక్ తొండపు వెంకటేశ్వర రావు సుగ్గల వెంకట్ గుప్తా తాళ్లూరి దిలీప్ చౌదరి గద్దల దిలీప్ ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్రి ప్రకాష్ దారవత్ వీరన్న రవీందర్ నాయక్ ప్రసాద్ నాయక్ వరుణ్ నాయక్ రాందాస్ నాయక్ భూక్యా నాగేశ్వరావు అరవింద్ జైదీప్ కోపిల రవికుమార్ ఇందిర నంధిత దుర్గ హరి నాయక్ వెంక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.